# శ్రీ మారెమ్మ తల్లి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు

## - 14న బండలాగుడు పోటీలు.. - గెలుపొందిన విజేతలకు ప్రత్యేక బహుమతులు








**రుద్రవరం రూరల్, మే12, ప్రభాతవార్త;** ఎండాకాలం వచ్చిందంటే గ్రామాల్లో ఏదో ఒకటి ఉతవాలు జాతరలు జరుపుకోవడం ఆనవాయితీ. ఇలా జరుపుకోవడం వల్ల పంటలు బాగా పండుతాయని గ్రామస్తులు, సోదర భావంతో మెలుగుతారని దేవదామూర్తులు చల్లగా చూస్తారని గ్రామస్తుల నమ్మకం. గ్రామాల్లో కక్ష్యలు కార్పణ్యాలు వీడనాడుతాయని అందరి నమ్మకం. ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలంలోని నల్లవాగుపల్లె గ్రామంలో మారెమ్మ తల్లి జాతరను గ్రామస్తులు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం మారెమ్మ తల్లి అమ్మవారికి వేద పండితుల మధ్య అభిషేకం, కుంకుమార్చన వంటి విశేష పూజలు నిర్వహించి మంగళహారతి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మొక్కుబడిగా వదిలిన దున్నపోతుని అలంకరించి గ్రామంలోని ప్రతి ఇంటికి ఊరేగింపుగా తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం దున్నపోతుని అమ్మవారి ఆలయానికి చేర్చి మంగళవారం తెల్లవారుజామున ఉదయం 3 గంటల నుంచి 4 గంటల మధ్య కాలంలో దున్నపోతుని బలిచ్చే కార్యక్రమం ఉంటుందని గ్రామపెద్దలు తెలిపారు. అనంతరం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి భక్తులు మరియు ప్రజలు వెకుఉ్కబడిగా బోనాలు అమ్మవారికి సమర్పిస్తారు. అనంతరం మారెమ్మ తల్లికి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మారెమ్మ తల్లి జాతర సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కోలాటం కార్యక్రమం, అలాగే 8;30 గంటల నుంచి తెల్లవారుజామున మూడు గంటల వరకు చెక్కభజన కార్యక్రమం నిర్వహించారు. మారెమ్మ తల్లి జాతర సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటికి చుట్టాలు, బంధువులతో గ్రామం కళకళ్లాడింది. మారెమ్మ జాతర సందర్భంగా గ్రామపెద్దలు 14వ తేదీన బుధవారంనాడు వృషభరాజుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ పోటీలు ఉదయం 7 గంటలకు మొదలవుతుందని, వృషభరాజుల బల ప్రదర్శనలో గెలుపొందిన వృషభ రాజములకు ప్రత్యేక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో మొదటి బహుమతి రూ.60 వేలు, రెండో బహుమతి రూ.40 వేలు, మూడోబహుమతి రూ.30 వేలు, నాలుగో బహుమతి రూ.20 వేలు, ఐదో బహుమతి రూ.10 వేలు, ఆరో బహుమతి రూ.8 వేలు, ఏడో బహుమతి రూ.5 వేలు, 8వ బహుమతి రూ.4 వేలు, తొమ్మిదో బహుమతి రూ.3 వేలు నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని గ్రామపెద్దలు తెలిపారు. పందెంల్లో పాల్గొన్న వారు సోమ, మంగళవారాల్లోపు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి కమిటీ వారిచే రశీదు పొందాలని కమిటీ పెద్దలు తెలిపారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**ఆస్పరి,మే 12,ప్రభాతవార్త:** అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియూ మండల గౌరవ అధ్యక్షుడు బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిడిపిఓ మద్దమ్మకు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటి జీవో నెంబర్ 8 మార్పు చేసి పెన్స న్,పి.ఎఫ్ అమలు చేయాలన్నారు. బాల సంజీవని యాప్‌లో మార్పులు చేసి కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యయూనియన్ నాయకురాలు జ్యోతి, విశ్వకుమారి, ఎస్.ఎఫ్.ఐ.నాయకులు రవి, అంగన్వాడీ వర్కర్ల పాల్గొన్నారు.

# వాటర్ పంప్‌హౌస్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

## – ప్రజలకు తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని సిబ్బందిని ఆదేశించిన మున్సిపల్ చైర్మన్



**ఆదోనిలీగల్, మే12, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ నీటి సరఫరాలో పారదర్శకత, సమర్థత కోసం నిరంతరంగా చర్యలు తీసుకుంటుందని మున్సిపల్ చైర్మన్ మహమ్మద్‌గౌస్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం వాటర్ పంప్‌హౌస్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పంప్ హౌస్ సిబ్బందితో మాట్లాడారు. ఆదోని పట్టణ పజ్రలకు తాగునీటిని అందించే విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు సక్రమంగా సకాలంలో నీటిని అందించేలా సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. కొంతమంది వ్యక్తులు అక్రమంగా పంపుహౌస్ నుంచి వాటర్ ట్యాంకుల్లోకి నీటిని వదిలే చర్యలు చేపడుతున్నారని తెలిసిందని, అలాంటి చర్యలను ప్రభుత్వం సహించదన్నారు. ఇటువంటి అక్రమ చర్యలు పట్టుబడితే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ హెచ్చరించారు. పంప్‌హౌస్‌లోని మోటార్ల పనితీరు, నీటి స్థాయిలు, సరఫరా గమనికలు వంటి విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీకి అందిన ఫిర్యాదులపైన కూడా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వాటర్‌మ్యాన్ మృతి

**ఆలూరు రూరల్, మే 12, ప్రభాతవార్త**



ఆలూరు మండలంలోని అరికేరతండా గ్రామ వాటర్‌మ్యాన్ ఈరన్న(50) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. మృతుడు పరిసర గ్రామాల్లో ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. ఈయన మృతి పట్ల ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామ్‌లీల విచారం వ్యక్తం చేస్తూ అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## : ఎఐటియుసి, సిఐటియు, కార్మికసంఘాల నాయకులు




**ఆలూరు రూరల్, మే 12, ప్రభాతవార్త**

కేంద్రకార్మికసంఘం పిలుపుమేరకు ఈనెల 20 నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి, సిఐటియు, కార్మికసంఘాల నాయకులు భూపేష్, నారాయణస్వామిలు పిలుపునిచ్చారు. సోమవారం కార్మికసంఘాల సమావేశాన్ని స్థానిక జ్యోతిబసు భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేస్తూ, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రవేటీకరణ ఆపాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ రద్దు చేయాలన్ని డిమాండ్ల కోసం కేంద్రకార్మికసంఘాల పిలుపుమేరకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ప్రభుతా్వలు అవలంభిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త సమ్మె విజయం చేయాలన్నారు. ఈనెల 19న స్కూటర్‌ర్యాలీ, 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ, మండలకే ంద్రాల్లో కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు, ఉద్యోగులు విధులు బహిష్కరించి సమె ్మలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు రామాంజినేయులు, రైతుసంఘం నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, చాపలగోపాల్, సిపిఎం మండల కార్యదర్శిశాకీర్, విఠల్, హమాలీసంఘం నాయకులు గోవింద్, తిమ్మప్ప, ఈరన్న, పాల్గొన్నారు.

# మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి



**కర్నూలు హాస్పిటల్, మే 12, ప్రభాతవార్తః** వైద్య ఆరోగ్యశాఖలోని ఎన్‌హెచ్‌ఎం కింద సిహెచ్‌ఓలు పనిచేస్తు గత రెండు సంవత ్సరాలుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాం దీనికి సంబంధించి మా న్యాయమైన డిమాండ్లసాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజు కావస్తున్నా అధికారుల నుంచి సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్చలకు పిలువడం లేదు. మా న్యాయమైన డిమాండ్లలో భాగంగా 6 సంవత ్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న సిహెచ్‌ఓస్‌ను రెగ్యులర్ చేయాలి, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులలో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలి. ప్రతినెల జీతంతో పాటు ప్రొత్సాహకాలు వేయాలి. ఈపిఎఫ్ పునరుద్ధరించాలి. హెచ్‌ఆర్ పాలసీ నిర్దిష్టమైన జాబ్‌చార్టు ఇవ్వాలి. ఈ డిమాండ్లు సాధించేవరకు సమ్మెకొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కరూ ్నలు డిస్ట్రిక్ ప్రసిడెంట్ చందన, వర్కింగ్ ప్రసిడెంట్ నాగేంద్ర ప్రసాద్, వైస్ ప్రసిడెంట్ నాగరాజు, ట్రెజర్ కార్తీక్ అండ్ డిస్ట్రిక్ సిహెచ్‌ఓలు పాల్గొన్నారు.

# స్కూటర్ అదుపుతప్పి యువకుడికి గాయాలు

**మంత్రాలయం,మే 12,ప్రభాతవార్త:**

నియోజకవర్గకేంద్రమై మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంవద్ద ఓ స్కూటర్ అదుపుతప్పి యువకుడికి గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది.వివరాల మేరకు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన రాజేష్ అనే యువకుడు భార్య గ్రామమైన సూగూరు గ్రామానికి స్కూటర్‌పై బయలుదేరాడు.అయితే అర్ధరాత్రి సమయంలో స్కూటర్‌పై వస్తుండగా ఒక్కసారిగా స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడింది.ఈ సంఘటనలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున ్న కుటుంబ సభ్యులు యువకుడిని మెరుగైన వైద్యం నిమిత్త ం 108 వాహనంలో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు.అయితే పరిస్థితి విషమించడంతో యువకుడిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పిఎం సూర్యఘర్ పథకానికి అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్ధం చేయండి : జిల్లా కలెక్టరు

**(మొదటి పేజీ తరువాయి ) :** శిరువెళ్ల, బండిఆత్మకూరు, పాణ్యాం, నంద్యాల, కోవెలకుంట్ల, సంజామల, అవుకు, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల ఎఇలను కలెక్టరు అందుకు గల కారణాలను అడిగి తెలుసుకుంటూ మండలాల వారీగా లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.

**గృహనిర్మాణాలు వేగవంతం చేయండి:** రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాకుకేటాయించిన 9,432 గృహాల లక్ష్యాన్ని ఇళ్లనిర్మాణాలను మే 31లోగా పూర్తిచేయాలని హౌసింగ్ ఇంజనీర్లు, ఎంపిడిఓలను కలెక్టరు ఆదేశించారు. కేటాయించిన లక్ష్యంలో ఇప్పటివరకు 2,597 ఇళ్లు పూర్తిచేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు శ్రద్ధ పెట్టాలని సూచించారు. రూఫ్‌స్థాయిలో ఉన్న 1804, రూఫ్‌కాస్ట్‌లో ఉన్న 592 గృహాలువెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టరు ఆదేశించారు. గృహనిర్మాణల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తానని వారం వారం ప్రగతి కనపడేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టరు ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసేందుకు అదనంగా ఎస్‌సి,బిసిలకు రూ.50వేలు, ఎస్‌టిలకు రూ.75, చెంచుపివిటిజిలకు రూ.లక్ష అందిస్తున్న ప్రోత్సాహాన్ని లబ్దిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహించాలని కలెక్టరు తెలిపారు.

**ఉపాధివేతనదారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచండి:** గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రిఇంద వేతనదారులకు ప్రతిరోజు పనిదినాలు తప్పనిసరిగా కల్పించి ఉపాధివేతనదారుల సరాసరి దినరేటను గణనీయంగా పెంచాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. ప్రధానంగా సోక్‌పిట్స్, పశువుల షెడ్లు, పశువుల నీటితొట్ల నిర్మాణ ప్రగతి ఆశించిన రీతిఇలో లేదని కేటాయించిన లక్ష్యం పూర్తిచేసేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. కొత్తపల్లి, వెలుగోడు, పాములపాడు మండలాల్లో ఉపాధివేతనదారుల సరాసరి దినసరి రేటు రూ.250 రావడం లేదని యావరేజ్ రేటు గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు.

# బదిలీపై వెళ్లిన యూనియన్ బ్యాంకు మేనేజరుకు సత్కారం



**బనగానపల్లె, మే 12, ప్రభాతవార్తః**

పట్టణంలోని యూనియన్ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ బదిలీపై నంద్యాల బ్రాంచికి వెళ్లగా బనగానపల్లె యూనియన్ బ్యాంకు సిబ్బంది వారి సేవలను కొనియాడి వారికి శాలువ కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ నాగేంద్రబాబు, ఫీల్డ్ అఫీసర్ ప్రాచీ బ్యాంకు సిబ్బంది దస్తగిరి, సురేష్, మధు, వినయ్, శ్రీకాంత్, సత్తార్ బాష, గోల్డ్ అప్రేజర్ శ్రీకాంత్, ఉశేన్, ఖాజా వలి, బిజినెస్ కరస్పాండెంట్‌లు తదితరలు పాల్గొన్నారు.

# మెగా డిఎస్‌సిలో అర్హులందరికీ అవకాశం కల్పించాలి

## – డివైఎఫ్ఐ నాయకులు



**ఆలూరు రూరల్, మే 12, ప్రభాతవార్త**

'డిగ్రీలో బిఎస్‌సి(సిఎస్)మ్యాథ్స్, ఫిజిక్స్ కంప్యూటర్ చేసిన అభ్యర్థులను స్కూల్ అసిస్టెంటు(ఫిజికల్ సైన్స్) పోస్టుకు అర్హత కల్పి ంచాలని మాజీ డివైఎఫ్‌నాయకులు శాకీర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనలు డిమాండు చేశారు. వారు సోమవారం మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్‌సైన్స్)విద్యార్హతకు సంబంధించి బిఇడిలో ఫిజికల్‌సైన్ ్స చేసిన అభ్యర్థులు డిగ్రీలో రెండు అప్షనల్ సబ్జెక్టులు ఫిజిక్స్, కెమిస్ట్రి ఉంటే స్కూల్ అసిస్టెంటు పోస్టులకు అర్హులని తెలిపారు. బిసిఏ గ్రూపు చేసిన వారికి మ్యాథ్స్, ఫిజిక్స్ ఉండదని, కాని వారు ఈ పోస్టుకు అర్హులన్నారు. ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, డిగ్రీలో మ్యాథ్స్, ఫిజిక్స్ కంప్యూటర్ సైన్సు చేసిన వారికి అర్హత కల్పించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్దన్, నాయకులు సూరి, డిఎస్‌పి అభ్యర్థి కృప, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కరించండి



**కొత్తపల్లె, మే 12, ప్రభాతవార్తః** గత నాలుగు రోజులుగా సింగరాజుపల్లె గ్రామం ఎస్సీ కాలనీపైపులైన్‌కు నీళ్లు రాక అల్లాడిపోతున్నామని కాలనీ వాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఖాళీ కొళాయి పైపును చూపుతూ బిందెలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. అధికారులకు, గ్రామ సర్పంచికి చెప్పినా పట్టించుకోలేదని అందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు.

# చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లె, మే 12, ప్రభాతవార్తః**

మండలంలోని నందవరంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం ఆలయానికి సోమవారం ఆధోని వాసులు గుమ్మనూరి రాజేశ్వరీ కుటుంబ సభ్యులు రూ.1.50 లక్షలు విరాళంను ఈవో జి కామేశ్వరమ్మ, ఆలయ అభివృద్ధి ఈ కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక పండితులకు అందేజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బ్రహ్మణులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**కర్నూలు విద్య, మే 12, ప్రభాతవార్తః** రాష్ర ంలో బ్రహ్మణులందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు కోరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మణులందరు రేషన్‌కార్డు లేనివారు నూతన కార్డు కొరకు అప్లపియి చేసుకొని అన్ని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే బ్రహ్మణ కో అపరేటివ్ సొసైటిలో సభ్యత్వం తీసుకొని అందులో గల స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ రామరాజు బ్రహ్మణులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యోగేంద్రనాథ్, కాళి ప్రసాద్ మరియు గాయత్రి బ్రహ్మణ సంఘం నాయకులు హనుమంతరావు, శిరీష మరియు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభారతి విద్యామందిర్ పూర్వ విద్యార్థి పాఠశాలకు కూలింగ్ వాటర్ ట్యాంక్ వితరణ



**ఆళ్లగడ్డ, మే 12, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణం అమ్మవారి శాల వీధిలోని శ్రీభారతి విద్యామందిరం పూర్వ విద్యార్థి వంగల సుదర్శన్‌రెడ్డి రూ.25 వేలు విలువచేసే కూలింగ్ వాటర్ ట్యాంక్‌ను సోమవారం పాఠశాలకు వితరణగా అందజేశారు. 2005 బ్యాచ్‌కు చెందిన సుదర్శన్‌రెడ్డి తన ఉన ్నతికి కారణమైన పాఠశాలను మరిచిపోకుండా అసరగా నిలిచారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే సావిత్రమ్మ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి పాఠశాలకు అందజేసిన కూలింగ్ వాటర్ ట్యాంక్‌ను కమిటీ బృందం సమక్షంలో ప్రారంభిచామని తెలిపారు. అనంతరం పాఠశాలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థి సుదర్శన్‌రెడ్డికి కమిటీ బృందం అభినందించారు. ఈకార్యక్రమంలో శ్రీభారతి విద్యామందిరం పాఠశాల అధ్యక్షులు రవికాంత్ చౌదరి, కార్యదర్శి గుండా శివకుమార్, కమిటీ సభ్యులు గంగాధర్, నారాయణ ఆచారి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఆవాసం..పశుగ్రాసం..!

**- ఎండుగడ్డికి భారీ డిమాండ్..**



వరికోతల సమయంలో కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో పాటు కూలీల రేట్లు ఒక్కసారిగా పెరిగిపోయాయి.. జిల్లాలో చాలా వరకు అంటే 90 శాతం రైతులు వరికోత యంత్రాల ద్వారా

**కోసిగి, మే 12, ప్రభాతవార్త**

పాడిరైతులకు గడ్డురోజులు ఎదురవుతున్నాయి.. ఎండుగడ్డి కొరత తీవ్రంగా ఉండడంతో పశుపోషణ రోజురోజుకు భారంగా మారుతోంది..దీంతో పశువులకు ఆవాసంగా పశుగ్రాసం తయారవుతోంది. ఈ నేపథ్యంలో ఎండుగడ్డికి భారీ డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు.. కూలీల కొరత వేదిస్తున్న కారణంగా పశుగ్రాసం కొరత తీవ్రమవుతోంది.. ప్రతి పంటలోనూ ఎండుగడ్డి నూర్పిళ్లు రైతులకు సవాల్‌గా మారుతోంది.. ఒకవైపు పంట నూర్పిళ్లతో పాటు పశువుల కోసం ఎండుగడ్డి సేకరణ కత్తిమీద సాములా మారింది.. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా చాలాశాతం ఎండుగడ్డి పొలాల్లో తడిచిపోయింది.. కోసిగి మండలంలోని నదీతీర గ్రామాలలో ఉంటున్న రైతులు పండించిన పంటలకు పైరుకోతలకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.. అంతేకాక వరికోతలు కోసారు.. ఈ కొరతకు ప్రధాన కారణం ఇప్పటి వరకు కోసిన గడ్డి రెండు నెలలకు మించి సరిపోదని రైతులు అంటున్నారు..గత పంటలో ట్రాక్టర్ ఎండుగడ్డి రూ.10వేలు ఉంటే ఈ సారి మాత్రం అది ట్రాక్టర్ గడ్డి రూ.12వేల నుండి 15 వేల వరకు అమ్ముతున్నారు.ఇవి కాకుండా అధిక ధరలకు రైతులు కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ ధరలకు అమ్మకం జరుపుతుండడంతో ఏం తోచని పాడి రైతులు అప్పులు చేసి గడ్డిని కొనుగోలు చేస్తున్నారు.. అంతేకాక భవిష్యత్తులో ఎండుగడ్డి ధర మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.. జిల్లాలో ఎమ్మిగనూరు, పత్తికొండ, కోసిగి తదితర ప్రాంతాల్లో జరిగే సంతలకు వారానికి వందల సంఖ్యల్లో పశువులు అమ్మకానికి వస్తున్నాయి.. మరోవైపు పాడికి దెబ్బతిన్న గేదేలు కబేళాలకు తరలిస్తున్నారు.. పశువుల కోసం నిర్మించే పాకల నిర్మాణానికి అధిక వ్యయం అవుతుండడంతో నిర్మాణ భారాన్ని భరించేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది..ఏది ఏమైనా పశువులకు అవసరమైన పశుగ్రాసం ఎండుగడ్డికి మాత్రం భారీ డిమాండ్ పెరిగిందని చెప్పవచ్చు.. ప్రభుత్వం స్పందించి పాడిరైతులకు ఉచితంగా ఎండుగడ్డిని అందించేందుకు అసరమైన ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

## వైభవంగా విజయదుర్గాదేవి మహా రథోత్సవం

- అమ్మవారిని దర్శించుకున్న ప్రదీప్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం,మే 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం,రచ్చుమర్రి గ్రామాల మధ్య వెలసిన శ్రీ విజయదుర్గాదేవి మహా రథోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి.రెండు గ్రామాల అమ్మవారి భక్తులు,ప్రజల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారికి ఉదయం నుండే ఆలయ అర్చకులు,పురోహితులు,పండితుల ఆధ్వర్యంలో వివిధ రకాల పూజలు నిర్వహించారు.గంగపూజ,పంచామృతాభిషేకం,ఆకుపూజ,కుంకుమార్చన,మంగళ హారతి, మహా నైవేద్యము,ప్రసాద వితరణ,ప్రభావళి ఉత్సవము తదితరపూజలు చేశారు.సాయంత్రం అశేష భక్తులమధ్య అమ్మవారి మహా రథోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకల సందర్భంగా అమ్మవారిని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిలు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ వేడుకలకు పక్కనున్న గ్రామాల అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం,తాగునీటి సౌకర్యం కల్పించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నల్లవాగుపల్లె ప్రారంభమైన మారెమ్మ జాతర వేడుకలు

**రుద్రవరం, మే 12, ప్రభాతవార్త**




మండలంలోని నల్లవాగుపల్లె గ్రామంలో సోమవారం మారెమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మారెమ్మ జాతరను పురస్కరించుకుని దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలో భాగంగా కోలాటం, చెక్కభజన నిర్వహిస్తున్నారు. మంగళవారం మారెమ్మకు బోనాలు సమర్పించి గ్రామస్తులు మొక్కులు తీర్చుకోనున్నారు. జాతరను పురస్కరించుకుని వృషభరాజముల బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వెల్దుర్తి యూనియన్‌బ్యాంక్ నూతన మేనేజర్ శైలేంద్ర



**వెల్దుర్తి,మే12,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని యూనియన్ బ్యాంక్ నూతన మేనేజర్ శైలేంద్ర సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు.కర్నూలు నుంచి బదిలీపై వెల్దుర్తి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌కు వచ్చారు.మేనేజర్ వెల్దుర్తికి రాగానే బ్యాంక్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఖాతాదారులకు అన్ని రకాలుగా సేవలు అందిస్తామన్నారు. రైతులకు,వ్యక్తిగత రుణాలతో పాటు పలురకాల రుణాలను నిబంధనల మేరకు అందజేస్తామన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తిరుణాల



**వెల్దుర్తి,మే12,ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని గ్రామదేవతైన రేణుకా ఎల్లమ్మ తిరుణాల బొమ్మన కుటుంబీకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించారు.బొమ్మన కుటుంబీకుల ఆడపడుచుగా అనాది కాలం నుంచి పిలువబడే రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ముందుగా బొమ్మన కుటుంబీకుల ఇళ్ల నుంచి బోణాలు తీసుకొని ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలతో సమర్పించారు.వేకువ జామున నుంచే భక్తులు ఎక్కువసంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.సాయంకాలం గ్రామపెద్దలు,ఆయకట్లతో కలిసి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో మేళతాళాలతో ఊరేగింపు చేసి రథంపై కూర్చోబెట్టి అశేషభక్తజనుల నడుమ రథోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బొమ్మన పెద్దిరెడ్డి,బొమ్మన రాజశేఖర్‌రెడ్డి,బొమ్మన రఘురెడ్డి,బొమ్మన రమాకాంత్‌రెడ్డి,ఆయకట్లు ఎల్లయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో హాజ్‌యాత్రికుడికి సన్మానం



**వెల్దుర్తి,మే12,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని ఈద్గా మస్‌జిద్‌లో సోమవారం హాజ్ యాత్రికుడు అబ్దుల్లాకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్‌బాష ముస్లిం సోదరులతో కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అబ్దుల్లాకు శాలువ,పూలమాలలతో సన్మానించారు.ఈ యాత్ర సుఖసంతోషాలతో సాగాలని ఆ అల్లాహ్‌ను వేడుకున్నామన్నారు.హాజ్‌యాత్రికుడు మాట్లాడుతూ అందరూ చెడువ్యసనాలకు దూరమై ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు.పరమతసహనం పాటించాలన్నారు.

## గడ్డిమందు సేవించి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**రుద్రవరం, మే 12, ప్రభాతవార్త**

మండలంలోని నాగులవరం గ్రామంలో దస్తగిరి అనే వ్యక్తి గడ్డిమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గడ్డిమందు సేవించిన వ్యక్తిని గుర్తించి పరిసరాల్లోని వారు వైద్యసేవలు అందించేందుకు ఆర్‌ఎంపి వద్దకు తరలించగా ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం అందించేందుకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గడ్డిమందు ఎందుకు సేవించారన్నది తెలియరాలేదు.

## ఎంజి పెట్రోల్ బంక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ



**ఎమ్మిగనూరు రూరల్ మే 12 ప్రభాతవార్త :** పట్టణంలో ఎంజి పెట్రోల్ బంక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు రంగన్న, భాస్కర్ యాదవ్, ఆధ్వర్యంలో రాజు మృతదేహంతో పెట్రోల్ బంక్ దగ్గర ధర్నా నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రాజు ఎంజి పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. పది రోజుల కిందట తల తిరిగి పరిపోవడంతో కుటుంబ సభ్యులు కర్నూల్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. తలలో రక్తం గడ్డ కట్టిందని డాక్టర్స్ ఆపరేషన్ చేయాలని తెలిపారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆపరేషన్ చేయించారు. కానీ రాజు కోమాలే కి వెళ్ళాడు. ఈరోజు మృతి చెందినట్లు డాక్టర్స్ తెలిపారు. మృతునికి ఎనిమిది నెలల గర్భవతి భార్య ,ఒక కుమారుడు ఉన్నారు. రాజు కుటుంబాన్ని ఆర్థికంగా ఎంజి పెట్రోల్ బంక్ యాజమాన్యం ఆదుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ చట్టాలు పై అవగహన కల్పించాలి

**ఎమ్మిగనూర్ రూరల్ మే 12 ప్రభాతవార్త :**

లేబర్ చట్టాలు పై అవగాహన కల్పించాలని ఏఐకేఎస్ , ఐ ఎఫ్ టు యు నాయకులు ఆధ్వర్యంలో లేబర్ ఆఫీసర్ కేసన్న కు వినిత పత్రం అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పల దుకాణాలలో పనిచేస్తున్న లేబర్లను నిలువునా దోచేస్తున్నారని వాళ్లను వెంటనే ఆదుకోవాలని లేబర్ ఆఫీసర్ విన్నవించుకున్నారు. పట్టణంలో, బట్టల షాపు, పెట్రోల్ బంక్, గుజిరి షాపు, ఫర్టిలైజర్ షాప్స్, పిండి గిర్ని, చెప్పుల షాపులు, బేకరీలో, మెడికల్ షాపులో, సినిమా థియేటర్లో, ఇటుకల బట్టీలు, నర్సింగ్ హోమ్ లు, టూ వీలర్, ఫోర్ వీలర్ మెకానికల్ షాపులల, అలాగే,అనేక దుకాణ రంగాల్లో కొన్ని, సంవత్సరాలుగా,పనిచేస్తున్న కార్మికులకు, జీతాలు, ఇన్సూరెన్స్, ఎలాంటి సౌకర్యాలు లేకుండా పని చేయించుకుంటున్నారు. వెంటనే వీళ్ళకి జీతాల భద్రత,ఉద్యోగ భద్రత కల్పించాలి, ప్రతి శనివారం కార్మికులకు సెలవు ఉండేది ఇప్పుడు చాలాకాలంగా వాళ్లకు సెలవులు లేవు ఇప్పటికైనా అధికారుల స్పందించి ప్రతి శనివారము సెలవు ప్రకటించాలని, ఐ ఎఫ్ టు,యూ,డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకుడు ఎం సత్తన్న, ఐఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి, ఎస్ బాబు, ప్రగతిశీల యోజన సంఘం డివిజన్ కన్వీనర్,, ఎస్ మునెప్ప, నరసింహులు పాల్గొన్నారు.

## రచ్చకెక్కిన జీజీహెచ్ స్టాఫ్ నర్స్ చీటీలకు గొడవ

**కర్నూల్ హాస్పిటల్ మే 12 ప్రభాతవార్త :**

ఈరోజు కలెక్టరేట్ లోని సునైనా ఆడిటోరియంలో ప్రజా సమస్య వేదిక జిజిహెచ్ కర్నూల్ లో చీటీ లేస్తున్న వారిపై ఫిర్యాదు చేశారు హెడ్ నర్స్ గా పనిచేస్తూ రిటైర్డ్ అయిన బి నాగమ్మ సర్వజన వైద్యశాల లో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న ఎం పద్మావతమ్మ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు సోమవారం ఆయన స్పందన కార్యక్రమంలో జేసి డాక్టర్ బి నవ్య కు ఫిర్యాదు చేశారు ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు జిజిహెచ్ లో స్టాఫ్ నర్స్ గా పని చేస్తున్న ఎం పద్మావతమ్మ తాను కలిసి ఒకే చోట ఉద్యోగం చేశామని ఆ సందర్భంలో ఆమె తాను చీటీలు వేస్తున్నామని చెప్పి వారితో ఐదు లక్షల చీటీలు సుమారు 32 లక్షలు మేరకు వేయించి మోసం చేసిందని డబ్బులు చెల్లించాలని కోరిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది తన కష్టార్జితం నంత తీసుకొని మోసం చేసి చేసిన స్టాఫ్ నర్స్ పై చర్యలు తీసుకోవాలని తన డబ్బులు తనకు ఇప్పించాలని ఆమె ఫిర్యాదులో కోరడమైనది

## నేటి నుంచి ఈనెల 19వరకు కౌలు రైతుల సదస్సులు ప్రారంభం

**: మండల వ్యవసాయ శాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి**



**ఆత్మకూరు,మే12,ప్రభాతవార్త:** నేటి నుంచి ఈనెల 19వతేది వరకు ఆత్మకూరు మండలపరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో కౌలు రైతుల సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాలలోని కౌలు రైతులందరు సదస్సులకు హాజరై తమ సమస్యలను వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తీసుకరావాలని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో కౌలు రైతులు రైతు సదస్సులకు హాజరై రైతుసేవ కేంద్రం నుంచి గ్రామ వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ అధికారులను సంప్రదించి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సదస్సులో భూ యజమానులు, కౌలు రైతులు హాజరై విజయవంతం చేసే విదంగా కౌలు రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

## కపటి గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలి



**ఆదోని మే 12 ప్రభాతవార్త :** ఆదోని మండలం జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర మాదిగ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఆదోని మండలం లో సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, కపటి గ్రామంలో, సచివాలయం నందు గత నెల రోజులుగా డిజిటల్ అసిస్టెంట్ లేనందున గవర్నమెంట్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అయినటువంటి ఇళ్ల పట్టాలు మరియు కొత్త రేషన్ కార్డులకు క్యాస్ట్ అండ్ ఇన్కమ్ సర్టిఫికెట్స్ కొరకు దరఖాస్తు చెయ్యడానికి ప్రజలు సచివాలయానికి వెళితే అక్కడ డిజిటల్ అసిస్టెంట్ లేనందువలన ప్రజలు చేసేదేమీ లేక సచివాలయం నుంచి ఇళ్లకు వెను తిరుగుతున్నారు కావున ఈ సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా సబ్ కలెక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది, ఈ సమస్యను పరిష్కరించలేకపోతే సమ్మె ఉద్రిక్తలు చేపడతామని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్, ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర మాదిగ, మండల కార్యదర్శి మాదిగ సుధాకర్, మహాదేవప్ప తదితరులు పాల్గొన్నారు.

## మా బంగారు, నగదు ఏమిపోలేదని పోలీసులకు తెలిపిన కిట్టయ్య





**కొలిమిగుండ్ల, మే 12, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల వద్ద గత శనివారం రోజు జరిగిన యాక్సిడెంట్ సమయంలో కనకాద్రి పల్లె గ్రామానికి చెందిన బోలేరో వాహనంలో దెబ్బలుతగిన వారికి సంబంధించిన బంగారు, నగదు పోయిందని కొన్నిపత్రికల్లో వచ్చింది. కానీ ప్రమాదం జరిగిన తరువాత పోలీసులు పోలీసులు బోలేరోవాహనంలో ఉన్న వస్తువులన్నింటిని గాయపడిన వారి బంధువులైన పుల్లయ్యకు అప్పగించడం జరిగింది. ప్రమాదంలో గాయపడినవారికి ఆ విషయం తెలిపిన తరువాత వారు ఇంట్లో వస్తువులు చుసుకొని వారికి సంబంధించి బంగారు, నగదు, సామాను అభరణాలు అన్ని ఉన్నాయని ఈరోజు ప్రమాదంలో గాయపడిన కిట్టయ్య అనే వ్యక్తి కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ రమేష్‌బాబు తెలిపారు. ప్రమాద సమయంలో పోలీసులు సహకరించిన విధానానికి కిట్టయ్య సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## అంగన్వాడీ వర్కర్స్‌సమ్మెను జయప్రదం చేయండి



**నందికొట్కూరు,మే 12,ప్రభాతవార్త:** ఈ నెల 20న అంగన్వాడీ వర్కర్స్‌సమస్యలపై జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డి.మదార్‌భీ పిలుపు నిచ్చారు. సోమవారం సమ్మెలో భాగంగా స్తానిక ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలనే రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని వెంటనే వాటిని రద్దు చేయాలని కోరుతు దేశవ్యాప్త సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిదేవి, లత,సువర్ణమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## చదువును మించిన సంపదలేదు

- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 12,ప్రభాతవార్త :** చదువును మించిన సంపదలేదనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు మించిన సంపదలేదనీ, కావున కష్టపడ కుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చన్నారు. విద్యార్థులకు ఇంగ్లీషు గ్రామర్ లోబాగంగా ఆర్టికల్స్‌ను సీనియర్ ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు బోధించారు. బాల్యం నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవరుచుకోవాలని సూచించారు. యం.ఊహలత, ఎస్.జ్యోతి ఇద్దరు కలిసి కలర్ పేపర్స్‌తోడిజైన్ తయారు చేసిన ఇరువురిని గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అభినందించారు. " పిల్లికి పెత్తనం" కథలోని నీతిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు చాక్‌లెట్స్ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి.. రథోత్సవ వేడుకలు ..!

**: ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి భారీగా హాజరైన భక్తులు**

**పెద్దకడబూరు, మే 12 ,ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్నకడబూరు గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి రథోత్స వ వేడుకలను గ్రామస్తులు సోమ వారం వైభవంగా జరుపుకున్నారు వేడుకలు సందర్భంగా టిడిపి వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి నర్వ రమాకాంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు ఆలయ కమిటీ పెద్దలు దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యే కంగా అలంకరించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు ఉదయం నుండే స్వామివారికి వివిధ రకాల పూజలు చేసే భక్తులు మొక్కలు తీర్చుకున్నారు సాయంత్రం దేవాలయంలో ఉన్న స్వాములవారి విగ్రహాన్ని పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి రథోత్స వం పై ప్రతిష్టించారు అనంతరము ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించిన అనంతరం వేలాది మంది భక్తుల మధ్య రథోత్స వాన్ని లాగారు ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూ యమ్మ జడ్పిటిసి సభ్యులు రాజేశ్వరి ఆలయ ధర్మకర్త నల్లారెడ్డి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి రామకృష్ణారెడ్డి వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి



చంద్రశేఖర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులు దశరథ రాముడు ఎంజి నరసన్న కలగట్ల లక్ష్మన్న పెద్ద లక్ష్మన్న వైసిపి నాయకులు జాము ముకయ్య ఆంజనేయ నాగరాజు లక్ష్మన్న గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు

**ఎద్దుల గిరక పోటీలు :** రథోత్స వ వేడుకలు సందర్భంగా బుధవారం టిడిపి నాయకులు రాఘవేందర్ రెడ్డి రమాకాంత్ రెడ్డి సహకారంతో ఎద్దుల గిరిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు టిడిపి నాయకులు ఎంజీ నరసన్న కలగట్ల లక్ష్మన్న లు విలేకరులకు తెలిపారు ఈ పోటీలు ఉదయము 8 గంటల నుండి సాయంత్రం వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలో పాల్గొనే ఎద్దుల యజమానులు సకాలంలో పోటీలు జరుగు ప్రదేశానికి హాజరు కావాలన్నారు పోటీలో గెలిచిన వారికి 15,000 10,000 8,000 5,000 చొప్పున నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు



# ఆర్.ఓ వాటర్ ప్లాంట్ల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని మే 12 ప్రభాతవార్త :** ఆదోని మండలం మండిగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా నీటి దోపిడీ చేస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్ల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేష్, నాగరాజు. తదితరులు గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మీరు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో సుమారు 8 వాటర్ ప్లాంట్లు ఉన్నాయని వాటికి ఎటువంటి అనుమతులు మంజూరు కాలేదని స్వయాన మండగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. పంచాయతీ పరిధిలో అనేక సంవత్సరాల నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా నిర్వహిస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్ల



యజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం సరైనది కాదని వారు తెలిపారు.ఇప్పటికే మండలంలో అనేక గ్రామాలలో మంచినీటి సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారని వారు తెలిపారు. ప్రధానంగా గ్రామాలలో పది రోజుల నుండి 15 రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా కాలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందని స్వయానా ఆదోని శాసనసభ్యులు అసెంబ్లీలో మాట్లాడటం జరిగిందని వారు గుర్తు చేశారు. అయితే పంచాయతీ పరిధిలో మాత్రం యధాఛగా భూగర్భ జలాల నీటిని ఎటువంటి అనుమతులు లేకుండా అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఆర్వో వాటర్ ప్లాంట్ యజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత వారందరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు సబ్ కలెక్టర్ని కోరడం జరిగింది.

# అమర జవాన్‌కు ఘన నివాళి

**- ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**జూపాడుబంగ్లా, మే,12 ప్రభాతవార్త :** భారత్-పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్లుకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని ఎమ్మేల్యే అన్నారు. జవాన్ మురళీ నాయక్ త్యాగం వృదా కాదని, మన దేశం కచ్చితంగా గొప్పవిజయం సాదిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి, జవాన్ల కుంటుంబాలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహశీల్ధార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపిడిఓ గోపికృష్ణ, సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ లక్ష్మినారాయణ, సీనియర్ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాడిజరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరెడ్డి, మందడి నారాయణరెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, రామ్మోహన్‌రెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, క ృష్ణారెడ్డి, రవి కుమార్ యాదవ్, సుధాకర్, పెద్దన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెగిన కరెంటు తీగలతో వ్యక్తికి తప్పిన ప్రమాదం

**- విద్యుత్‌ఘాతంతో రెండు గొర్రెలు మృతి**

**పాములపాడు (రూరల్), మే 12, ప్రభాతవార్తః** పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లుకు చెందిన రెండు గొర్రెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి. వ్యక్తికి ప్రమాదం తప్పింది. స్థానికుల వివరాల మేరకు ఇస్కాల గ్రామం బవనాసి నది ఒడ్డున ఉన్న శ్రీనందీశ్వర ఆలయం సమీపంలోని రైతు ప్రసాద్ పొలం వద్ద కరెంటు తీగలు తెగికిందపడడంతో పొలాల్లో మేపుతున్న గొర్రెల మంద



అటుసైడ్ వెళ్లగా గొర్రెలు ఒక్కసారి కరెంటు తీగలను తగిలి మృతిచెందాయి. ఇస్కాల గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. పక్కనున్న వ్యక్తులు వెంటనే కరెంటు వైర్లను కట్టెలతో కొట్టి కర్రలతో దూరంగా తోసివేయడంతో ప్రమాదం తప్పింది. నవీన్ అనే వ్యక్తికి ఎలాంటి అపాయం లేకుండా బయటపడ్డారు. బోయ వెంకటేశ్వర్లుకు చెందిన రెండు చనిపోవడంతో రూ.30 వేల నుండి 40 వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. విద్యుత్ అధికారులు పొలాల్లో ఇలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కోరారు.

# గీతాకులాల మద్యం దుఖాణానికి ధరఖాస్తుల ఆహ్వానం

**: నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ ఎక్సై ్ంజ్ అధికారి రవికుమార్**
**: నంద్యాల జిల్లా వాసులుగా ఉన్న వారికే అర్హత**
**: ఆత్మకూరు ఎక్సైంజ్ సిఐ కిషోర్‌కుమార్**

**ఆత్మకూరు,మే12,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని నంది కొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలంలోని గీతాకులాలకు చెందిన వ్యక్తులు మద్యం దుఖాణానికి ధరఖాస్తులు చేసుకోవాలని నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైంజ్ అధికారి ఎస్.రవికుమార్ సోమవారం విలేకరుల సమావేశంలో తెలపడం



జరిగిందని ఆత్మకూరు ఎక్సైంజ్ సిఐ కిషోర్‌కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వతేది సాయంత్రం 5గంటల లోపు పగిడ్యాల మండలంలోని గీతా కులాల మద్యం దుఖాణానికి ధరఖాస్తు సమర్పించే గౌడ కులస్తులు ముందుకు రావాలని తెలిపారు. ఈ దుఖాణానికి నంద్యాల జిల్లా వాసులు అర్హులుగా ఉంటారని గుర్తు చేశారు. సంబందించిన తహశీల్దార్ వద్ద కుల దృవీకరణ పత్రం పొంది ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒక్కో దరఖాస్తు దారుడు నాన్ రిఫండబుల్ పీజు రూ.2లక్షలు డిడి రూపంలో కానీ, చలన రూపంలో సమర్పించవచ్చని తెలిపారు. ఆన్‌లైన్, ఆప్‌లైన్ విదానంలో ధరఖాస్తు సమర్పించాలన్నారు. 2024 - 2025 లైసెన్సు సంవత్సరానికి రూ.11,45,834 పీజు చెల్లి ంచాలని గుర్తు చేశారు. 2025- 2026 సంవత్సరానికి రూ.30,25,000 లైసెన్సు పీజు చెల్లించి గీతా కులాల మద్యం దుఖాణానికి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఏదైన సమాచారం కోసం 8008828467, నందికొట్కూరు ఎక్సై ్ంజ్ సిఐ రామాంజినేయులు 9440902576 సంప్రదించాలని తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ నర్సెస్ దినోత్సవం



**కర్నూలు హాస్పిటల్, మే 12, ప్రభాతవార్తః** అంతర్జాతీయ నర్సెస్ దినోత ్సవం సందర్భంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూల నందు ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం లీలావతి, బంగారి అధ్వర్యంలో నర్సెస్ దినోత ్సవ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథులుగా కోడుమూరు ఎమ్మెల్యే పి దస్తగిరి, ఏపీఎన్‌జిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ విసిహెచ్ వెంగల్‌రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర ్భంగా నర్సెస్ స్టాటివ్ ఫ్లోరెన్స్ నైటేంగిల్‌కు క్యాండిల్ వెలిగించి పూలమాలతో సత్కరించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సెస్ సమస్యలు చాలవరకు నా దృష్టిలో ఉన్నాయి. అవి ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేయడానికి నా వంతు కృషిచేయగలనని హామి ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈదినోత్సవం సందర్భంగా నర్సెస్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అసుపత్రి సూపరింటెడెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నర్సెస్ సమస్యలను నా వంతు పరిష్కారం దిశగా ముందుకు పోతామని హామి ఇవ్వడం జరిగింది. కార్య క్రమంలో కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎంసి కాశన్న, ఎం రామకృష్ణ, డోన్ తాలూక అధ్యక్షులు షమివుల్లా, కరూ ్నలు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులు కెసిహెచ్ కృష్ణుడు, చిరంజీవి, జనార్ధన్‌రెడ్డి, కర్నూలు నగర కార్యవర్గం శ్రీనివాసులు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా అఖీలాండకోటి బ్రహ్మాండ నాయకుడి కళ్యాణం..

**- కోట చెన్నకేశవస్వామి నుంచి పేట చెన్నకేశవస్వామి ఆలయం వరకు పల్లకిసేవ**
**- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు - అలరించిన చిన్నారుల భరతనాట్యం**

**గడివేముల, మే12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారంనాడు అఖీలాండకోటి బ్రహ్మాండ నాయకుడి శ్రీదేవిభూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ఆగమ







పండితులు శ్రీ నరసింహచార్యులు, వేద పండితులు, అర్చకులు శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరనల మధ్య గ్రామపెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్స వంలో యజ్ఞ పవీతం, మాంగళ్యధార, తలంబ్రాలు, వారణమయ వంటి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు స్వామివారి కళ్యాణ వేడుక గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అంతకముందు ఉదయం గడివేములలోని స్థానిక కోట చెన్నకేశవస్వామి ఆలయం నుంచి పేట చెన్నకేశవస్వామి ఆలయం వరకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచ అర్చకులు శ్రీకాంత్, హేమ కేశవయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవిభూదేవి సమేత చెన్నకేశవస్వామి పల్లకిని పురవీధులగుండా ఊరేగిస్తూ భాజా భజంత్రీలతో భక్తిశ్రద్ధలతో పల్లకిసేవను నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయ అధికారులు, గ్రామపెద్దల సమక్షంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాత్రి వేసిన భరతనాట్యం కార్యక్రమం భక్తులను అలరించింది. ఈ కార్యక్రమాల్లో గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు లింగాల పెద్దశివారెడ్డి ఇంట్లో విషాదం

**- పరామర్శించి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, మే 12, ప్రభాతవార్తః** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు లింగాల పెద్ద శివారెడ్డి ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. ఆయన పెద్ద కోడలు లింగాల రమాదేవి (43) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. విషయం



తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి టంగుటూరు గ్రామానికి చెరుకొని ఆమె మృతదేహానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే వెంట ఉండి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట గాలి హనుమంతరెడ్డి, వంగల సురేష్‌కుమార్‌రెడ్డి, కానాల నాగేశ్వర్‌రెడ్డి, డి వుశేని, గ్రామ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు మే 19 నుండి 28 వరుకు

**కర్నూలు విద ్య, మే 12, ప్రభాతవార్తః** సంచాలకులు ప్రభుత్వ పరీక్షా కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ విజయవాడ వారి అదేశాల మేరకు ఎస్ఎస్‌సి అడ్వాన్ ్డ సప్లమెంటరీ పరీక్షలు మే 19 తేది నుండి 28వ తేది వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడమైంది. 2025 ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో విఫలమయిన అభ్యర్థులందరు హాల్‌టిక్కెట్‌లను మే 12వ తేది నుండి కింది ప్లాట్‌ఫారంల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చ న్నారు. అధికారిక వెబ్‌సైట్ సంబంధిత స్కూల్ హెచ్‌ఎం వారి స్కూల్ లాగిన్ అధారాలను ఉపయోగించి (యూజర్ నేమ్, స్కూల్ కోడ్, పాస్‌వర్డు, స్కూల్ ద్వారా సెక్యూరిటి చేయబడింది) బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ (బిఎస్‌ఈఏపి)అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యు. బిఎస్‌ఈ.ఏపీ.జిఓవి.ఇన్ నుండి హాల్‌టిక్కెట్ లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వాట్సప్ మన మిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) అభ్యర్థులు 9552300009కు హాయ్ అని సందేశం పంపి విద్యాసేవలు ఎంచుకోవడం దా ్వరా తమ హాల్‌టిక్కెట్‌లను తిరిగి పొందవచ్చన్నారు.

# నల్లకాల్వ గ్రామంలో కబడ్డీ పోటీలకు హాజరైన డిఎస్పీ, సిఐ

**: మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికిన గ్రామ పెద్దలు**
**: గ్రామంలో అందరు కలసి కట్టుగా ఉన్నప్పుడే గ్రామ అభివృద్ధి**
**: నూతన చర్చి ప్రారంభోత్సవం సందర్బంగా కబడ్డీ పోటీలు ప్రారంభం**

**ఆత్మకూరు,మే12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామంలో తెలుగు బాప్టిస్టు చర్చి ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి బాయ్స్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు ముఖ్య అతిధులను గౌరవంగా పూలపుష్పంతో ఆహ్వానం పలికారు. అనంతరం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో కలసి కట్టుగా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. అందరి సహకారంతో ప్రార్థన మందిరం నిర్మించుకోవడం హర్శించదగ విషయమని కొనియడారు. మూడు రోజుల పాటు ప్రతిష్ట మహోత్స వం నిర్వహించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కబడ్డీ పోటీలకు అవకాశం కల్పించడం మంచి శుభపరిణమని కొనియడారు. ఈ కార్యక్రమంలో నల్లకాల్వ సీనియర్ పాత్రికేయులు మిద్దె బాలరాజు, మాణిక్యం, చిన్న సుబ్బన ్న, సంఘపెద్దలు స్వాములు, నాగరాజు, సుబ్బయ్య, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌ను మర్యాదపూర్వకంగా

**: కలిసిన టిడిపి నేత బచ్చునాగేశ్వరరెడ్డి**



**రుద్రవరం, మే 12, ప్రభాతవార్త** రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌ను రుద్రవరం మండలం డి.కొత్తూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బచ్చునాగేశ్వరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ ఉండవల్లిలో నారాలోకేష్‌ను కలిసి తమ ప్రాంతం అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని కోరామన్నారు. తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచి పార్టీలోనే ఉంటూ పార్టీ విజయం కోసం పనిచేసిట్లు వివరించామన్నారు. లోకేష్ సాను కూలంగా స్పందించి తమ ప్రాంత అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# 3,500 ఎకరాల భూములను భారత్ సింధూర్ పారిశ్రామిక వాడగా నామకరణం చేయండి

**-నంద్యాల జిల్లా కలెక్టరుకు మాజీ ఎంఎల్‌ఏ లబ్బివెంకటస్వామి విజ్ఞప్తి**



**నంద్యాల, మే 12, ప్రభాతవార ్త ప్రతినిధి** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండలంలో ఉన్న 2,500 ఎకరాలకు భారతసింధూర్ పారిశ్రామికవాడగా నామకరణం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టరు మాజీ ఎంఎల్‌ఏ లబ్బివెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కారవేదికలో లబ్బి వెంకటస్వామి కలెక్టరుకు విజ్ఞాపన పత్రం ద్వారా కోరారు. తాను ఎంఎల్‌ఏగా ఉన్న 2010 సమయంలో పైపాలెం, కలమందలపాడు గ్రామాల్లో సుమారు 4వేల ఎకరాల భూములను సర్వే చేయించి ఎపిఐఐసికి అధికారికంగా కేటాయించినట్లు కలెక్టరుకు వివరించారు. కొన్ని పనులకు పోగా నేడు 3,500 ఎకరాల భూములు మిగిలి ఉన్నాయని, వీటిని ఎపిఐఐసి ద్వారా నందికొట్కూరు నియోజక వర్గంలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, బిసి యువతీయువకులకు పారిశ్రామికవేత్తలుగా రాణించేలా శిక్షణ ఇచ్చి రోస్టర్ పద్దతిలో భూములను కేటాయించాలని కోరారు. ఈ పద్దతి ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చునని సూచించారు. ఈ పారిశ్రామికవాడకు సమీపంలోనే విమానశ్రయం ఉందని, రెండు జాతీయరహదారులు ఉన్నాయని వివరించారు. కలమందలపాడు చెరువుకు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా సాగునీరు నింపండి:మిడుతూరు మండలం కలమందల పాడు చెరువుకు హంద్రీనీవా,సుజలస్రవంతి, కెసికెనాల్ నీటిని నింపాలని కోరారు. ఈ చెరువు ద్వారా మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాలకు చెందిన 20వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని వివరించారు. వీటిని పరిశీలిస్తామని కలెక్టరు మాజీ ఎంఎల్‌ఏకు హామీ ఇచ్చారు.

# సచివాలయంలో సిబ్బంది కొరతపై.. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

**- ఎంపీడీఓ వరలక్ష్మి**



**హాలహర్వి, మే12, ప్రభాతవార్త;** మండలంలోని సచివాలయల్లో సిబ్బంది కొరతపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని చింతకుంట సచివాలయాన్ని ఆమె పరిశీలించారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చింతకుంట సచివాలయంలో సిబ్బంది కొరత విషయమై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రెండో సచివాలయంలో ఒక్కరే ఉండడంతో సిద్ధాపురం సచివాలయం నుంచి అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను చింతకుంట సచివాలయానికి డిప్యూటేషన్ వేసినట్లు తెలిపారు. కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.